# జవాబు లేని ప్రశ్న

పొన్నాడ సత్యప్రకాశరావు

"ఏమండోయ్ ఎనిమిది గంటలు దాటింది. శుక్రవారం పొద్దు మొద్దు నిద్దురేమిటండి బాబు" శ్రీమతి వేదవతి సణుగుడు చెవిలో దూరినా ఇంకా మత్తుగా ఉండటంతో లేవబుద్ధి కావటం లేదు. రాత్రి 'షరాన్‌స్టోన్' సినిమా చూసి వచ్చి పడుకొనే సరికి రెండు దాటింది మరి.

"మిమ్మల్నే...ఏదో పనుంది...వేగం వెళ్లాలన్నారు కదండీ" విసుగ్గా చూశాను శ్రీమతి వైపు.

విసుగు వదిలిపోయింది. అప్పటికే అభ్యంగన స్నానం, చేతులు రెండూ తల వెనుకకు పెట్టి చిక్కు తీసుకొంటుంది నిలబడీ...ఆ ఫోజు చాలా ప్రవోకేటింగ్‌గా ఉంది షరాన్‌స్టోన్ కన్నా...రోజూ చూస్తున్న అందాలే అయినా...అసలు ప్రతి శుక్రవారం వస్తూ వస్తూ స్త్రీలకు క్రొత్త అందాలను కానుకగా తెస్తుందేమో అనిపించింది.

'ఇంక చాలు లేవండీ'...అంటూ నేను కప్పుకొన్న దుప్పటిని లాగేసి కెవ్వుమంది. నా వంటి మీద దుప్పటి తప్ప మరేమి లేదు. లుంగీ ఏమయిందో తెలీదు. ఆమె కళ్లు తెరిచేలోగా నడుం చుట్టూ చేతులు పోనిచ్చి దుప్పటిలోకి లాక్కొన్నాను. "ఛీ..దరిద్రం... శుక్రవారం పూటా...పాచి మొహం మీరూను...పిల్లలు లేచే ఉన్నారు." ఆమె గొణుగుడు పట్టించుకోకుండా నా పెదవులు అవి అనుకొన్న పనిచేసి కానీ వదలలేదు.

"ఛీ...వెధవ ఇంగ్లీషు సినిమాలు చూసి రావడం...నన్ను చంపటం...రాత్రి రెండు దాకా నిద్ర పోనివ్వలేదు. మీరేమో ఎనిమిది దాకా పడకేసారు. నాకెలాగూ కుదరదు. పైగా ఏ పని సాయం చెయ్యరు. పైగా వేళకు అన్ని అమర్చకపోతే చిందులేస్తారు." అందమైన కోపం అది.

"అన్యాయం! భర్తగా నా కర్తవ్యాన్ని తు.చ తప్పకుండా నిర్వహిస్తున్నాను...ఏ లోపం కలుగకుండా.. మరింత శక్తికోసం యోగా...ఎయిరో బిక్స్ కూడా మొదలుపెట్టాను."

"చాల్లెండీ సంబరం..నలభైల్లో పడ్డారు. సిగ్గు లేకపోతే సరి" ఇంతలో వీధి తలుపులు ధడేల్ మని తెరచుకొన్న శబ్దం వినబడింది. అంత నెమ్మదిగా తోసాడు అంటే అది అప్పటికే వీధిలో ఆడుకొంటున్న పుత్రరత్నం చైతన్య పనే అయ్యుంటుంది. మరుక్షణంలో బెడ్‌రూంలోకి వచ్చాడు. శ్రీమతిని వదిలేసాను.

"అమ్మా మన ఇంటిముందు రిక్షా ఆగిందే"...అన్నాడు అయిదేళ్ల కృష్ణచైతన్య.

అమ్మా...అమ్మా..మరేమో వైజాగ్ నుంచి..సుశీలత్తా వాళ్ళు వచ్చారే! చైతన్య వెనకాలే వచ్చిన పదేళ్ల కూతురు మధుమయి అందించు. ఇద్దరూ వార్త చెప్పి తుర్రుమన్నారు.

ఇంత సడెన్‌గా వచ్చారేమిటో అనుకొంటూ వెళ్లబోయింది వేదవతి.

నేను లేవబోయి...దుప్పటి క్రింద లుంగీ లేదని గుర్తొచ్చి, 'ఓయి...ఓ లుంగీ ప్లీజ్' అరిచాను.

డబుల్‌కాట్ క్రిందపడి ఉన్న లుంగీని తీసుకొని 'అలాగే ఉండండి...కుదురుతుంది రోగం' అని బెడ్‌రూం గుమ్మం వరకు వెళ్లి అక్కడనుంచి నా మీదకు విసిరి డ్రాయింగ్ రూంలోకి వెళ్లింది.

లుంగీ, షర్ట్ వేసుకొని డ్రాయింగ్ రూంలోకి వెళ్లేసరికి సుశీలక్క, భాస్కరం బావ, మేన కోడలు ఆశ కుర్చీలలో కూర్చుని ఉన్నారు. వేదవతి పలుకరిస్తోంది. పిల్లలు అప్పడే వాళ్లు తెచ్చిన స్వీటు ప్యాకెట్ పని పడుతున్నారు.

విషయం ఏమిటంటే ఆశకు పెళ్లి సంబంధం వచ్చిందట. మాకు వైజాగ్ రావడం పడదు. అమ్మాయినే విజయవాడ తీసుకురండి. ఇక్కడ మీ తమ్ముడి ఇంట్లో పెళ్లి చూపులు ఎరేంజ్ చెయ్యండి అన్నారుట. అందుకోసం వచ్చారు. నాకు వివరాలు వ్రాసారుట కాని ఉత్తరం చేరలేదు.

బావగారు వైజాగ్‌లో ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో యు.డీ.సీ. గా చేస్తున్నారు. ముగ్గురు ఆడపిల్లలే. పెద్దవాళ్లు భ్రమరాంబ, చాముండేశ్వరీ..ఇద్దరికీ పెళ్లిళ్లు అయిపోయాయి. ఏంటా పేర్లు కొంచెం నాజూకు పేర్లు పెట్టండి పిల్లలకు అని ఎవరో అంటే బావతో పోట్లాడి మూడోదానికి ఆశారాణి అని పేరు పెట్టింది అక్క.

ఆశ కూడా ఆశలు రేకిత్తేంచేటంత అందంగానే ఉంటుంది. మాటకారి. గడసుపిల్ల. ఎప్పుడూ చలాకీగానే ఉంటుంది. అయితే అన్ని మాగున్నా కట్నం దగ్గర సంబంధాలన్నీ బెడిసి కొడుతున్నాయి. మా బావ కట్నం యాభైవేల కన్నా ఇచ్చుకోలేదు మరి. పెళ్ళి ఖర్చులు, లాంఛనాలు ఇంకో యాభై ఎలాగూ అవుతాయి. కొన్ని సంబంధాలు కట్నం దగ్గర తప్పిపోగా, కొన్ని మంచి సంబంధాలు కేవలం, అబ్బాయిది గవర్నమెంట్ జాబు కాదని మా బావే ఒప్పుకోలేదు. ప్రైవేటు జాబులకి, బిజినెస్ మ్యాన్‌లకి సెక్యూరిటీ లేదని ఆయనవాదం...ఈయనేమో ఏ ఇంజనీర్‌నో కొనగలిగే స్థితిలో లేరు. ఈయన కెపాసిటీకి క్లర్కు తప్పించి మరెవ్వరు దొరకరు. అయినా ఈ రోజులలో. గవర్నమెంట్ జాబ్‌లెంత మందికి దొరుకుతున్నాయి...బిజినెస్, కొన్ని ప్రయివేటు కంపెనీల ముందు గవర్నమెంట్ జాబ్



## ఒకరి నష్టం– ఒకరి లాభం

ఈమధ్యే బాలీవుడ్ బాక్సాఫీసు దగ్గర చీదేసిన 'మేరే దో అన్‌మోల్‌రతన్' సినిమాలో ముందుగా అక్షయ్ ఖన్నా, కుమార్ గౌరవ్‌లని తీసుకున్నారట. అయితే కుమార్ గౌరవ్ సినిమాలకంటే టీవీల్లోనే గుర్తింపు బావుంటుందని ఈ సినిమా వదిలేశాడు. ఈ సినిమా తీస్తున్న రవిశంకర్‌తో వచ్చిన చిన్న గొడవ కారణంగా అక్షయ్ ఖన్నా కూడా తప్పుకోవడంతో చివరికి అర్షద్ వర్మని తీసుకున్నారు.

